ANDHRA BHOOMI Phone: Editorial — 74085
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-38

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు
డిస్ప్లేయర్ 240 చెం.మీ. వరకు చెం.మీ. 18 1-00
కాంట్రాక్టు 350 చెం.మీ. 12 శాతంలు ... 1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు చెం.మీ ... 2-40
కంపెనీ అర్థనోటీసులు చెం.మీ. ... 1-60
వివరాలకు
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికింద్రాబాద్ (ఆం. ప్రా.)

స్వస్తిక్ వారి బ్రహ్మాండమైన ఆఫరు:
అదనపు ఖరీదు లేకుండా నాలుగు వాయిదాలలో చెల్లిస్తే
సింగర్స్
మెట్రిట్ కుట్టు మెషీన్లు
(మోడల్: ఆర్. ఎ 80 ఆర్. ఎ 88 ఎమ్. టి. ఎ. 88)
కాళ్ళమెషీను-చేతిమెషీను
మీ స్వంతం కాగలవు
ఫోన్: 76974
స్వస్తిక్
కమర్షియల్ కార్పొరేషన్
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

సంపుటి 6 ; సంచిక 215 | సికిందరాబాద్ | 10-5-1966 | మంగళవారం | ★ | 4 పేజీలు: 8 పైసలు

లైసెన్సులు పొందనవసరం లేకుండా 11 పరిశ్రమలకు సౌకర్యం

ప్రయోగాత్మకంగా, అమలు పరచ నిర్ణయించినట్టు లోక్‌సభలో మంత్రి సంజీవయ్య ప్రకటన

టిబెట్ ప్రతిపత్తిపట్ల మనవైఖరి మారాలని లోక్‌సభలో సూచన

న్యూఢిల్లీ, మే 9 (పి టి ఐ.)

టిబెట్ పరిస్థితులలో వచ్చిన మార్పు దృష్ట్యా టిబెట్‌పై చైనా పార్లమెంటు ఆధిపత్యానికి ఇండియా అంగీకరించి రాజకీయ సూచనలు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో శ్రీపివుల్లాను.

పి.ఎస్.పి. సభ్యుడు శ్రీ హేమ్ బరువా పై విధంగా మాదన చేశారు. భారతదేశంలో అంతర్భాగమైనట్టి కాశ్మీర్‌లో ప్రజలకు స్వయం నిర్ణయాధికారం ఇవ్వాలని చైనా వాదిస్తున్నదని అంగీకారం. టిబెట్‌లో పరిస్థితులు మార్పు కలిగాయనీ, ప్రజలను హత్య చేయడమన్నది చట్టబద్ధమైన తర్కంగా పరిణమించిందని శ్రీ బరువా చెప్పారు.

ఇప్పుడున్న ఒప్పందాన్ని తిరస్కరించాలని ఇకపై ప్రధానాంశం కాదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు. చైనా అక్రమం పద్ధతిలో వ్యవహరిస్తున్నదనే కారణంగా, మనం అవైఖరిని అవలంబించకపోయినా పూర్తిగా సమర్థనీయం కాదని విశ్వాసాన్ని మనం అవలంబించుకోవలసి వస్తుంది. చైనా విధానంలోని లోపాలను మనం పేర్కొనవలసి వస్తుందని విదేశాంగ మంత్రి తెలిపారు.

పంచశీల అనేది ఇప్పుడు ఎక్కడ ఉన్నదో తెలియదనీ, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోగలిగినదేమీ లేదని శ్రీ కపూర్ సింగ్ ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు.

శ్రీ మధులిమాయే ప్రశ్నకు మంత్రి ఇచ్చిన సమాధానంలో, చైనా అధికారులు టిబెట్‌లో జారీచేస్తున్న పంచశీల అనేది వ్యక్తిరేకత్వం పాటించిన విషయం ప్రభుత్వానికి తెలుసునని అన్నారు.

టిబెట్టులో అశేషమంది బౌద్ధవిద్యార్థులు పరిశీలనా మానుకు విదేశీయులను విడుదలచేసి తమ అభిప్రాయాలకు విద్యార్థులకు అవకాశం కల్పించాలని శ్రీ వంజీవయ్య చెప్పారు.

ఈ మినహాయింపు కేవలం ప్రయోగాత్మకమే మాత్రమేనని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా అవసరమైన పరకు మాత్రమే కంట్రోళ్ళను వినియోగించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ప్రకటన దృష్ట్యా ఇయీ పాక్షాల్యాలను ప్రభుత్వం ప్రకటించినదని ఆయన చెప్పారు.

ఫలితాలనుబట్టి భావి విధానం రూపొందిస్తామని వివరణ

న్యూఢిల్లీ, మే 9 (పి టి ఐ)

పరిశ్రమల అభివృద్ధిని క్రమబద్ధం చేయడానికి ఉద్దేశించిన పరిశ్రమల లైసెన్సింగ్ చట్టమండి 11 పరిశ్రమలకు మినహాయింపు ఇవ్వడం ద్వారా, అనవసరమైన కంట్రోళ్ళను తొలగించే విధానంలో ప్రభుత్వం మరో అడుగుముందుకు వేసినది.

ఇప్పుడు ఈ పరిశ్రమలను పెంచాల్సి వస్తే కేంద్ర ప్రభుత్వ లైసెన్స్‌తోనే దరఖాస్తుచేయ వలసియుంటుంది.

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సంజీవయ్య లోక్‌సభలో నేడు వివరాలను ప్రకటిస్తూ కంట్రోళ్ళు తొలగించడంవల్ల ఏర్పడే పరిస్థితినిగూర్చి ఒకటి రెండు సంవత్సరాల అనంతరం ప్రభుత్వం ఏమి తీసుకోగలదని పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం రూపొందించడంలో యీ చర్య తమ ఆధారంగా చేసుకోగలదని చెప్పారు.

లైసెన్స్ పద్ధతినుండి మినహాయించిన పరిశ్రమలు – ఇనుము ఉక్కు స్టీల్ ఫౌండ్రీ; ఇనుము, ఉక్కు కాస్టింగులు ఫోర్జింగులు; విద్యుత్ శక్తి మోటార్లు (ఇన్‌టిగ్రల్ హార్స్ పవర్ లోపు); పల్స్-పుడ్ పల్స్ యాంత్రికరహితయినవి (వ్యక్తిగతమైనవి) కాకపోతే; పవర్ అల్యూమినియం; పాస్ఫరస్ ఎరువులు తప్ప మిగిలిన పరిశ్రమలు; గోధుమ, జొన్న, ఉత్పత్తులు; గానాలు, పిగ్‌మెంట్ డిస్పర్సన్ పదార్థములు ఇన్సులేటింగ్ బోర్డులు, అస్బెస్టస్ బోర్డులు వంటివి, కలప పదార్థములు-పెట్టె.

అంటూ అశేష పరిశ్రమలను లైసెన్సింగ్ చట్టంనుండి మినహాయించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ సంజీవయ్య చెప్పారు.

లైసెన్సులు అవసరంలేకుండా మినహాయింపు ఇచ్చిన పరిశ్రమలు లెక్కల విమర్శం మాత్రం పాంకేతిక అభివృద్ధి లైబ్రరీ జనరల్ గ్రంథాలయంలో రిజిస్టరు చేయించుకోవాలని శ్రీ సంజీవయ్య చెప్పారు.

ఈ మినహాయింపు కేవలం ప్రయోగాత్మకతకు మాత్రమేనని శ్రీ సంజీవయ్య స్పష్టం చేశారు.

దేశ ప్రయోజనాలదృష్ట్యా అవసరమైన పరకు మాత్రమే కంట్రోళ్ళను వినియోగించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తెలిపారు.

నేవిగేటర్ల సమ్మెలో పనిలేని ఇతర ఉద్యోగులకు వేతనాలు

ఎయిర్ ఇండియా కార్పొరేషన్ సంకల్పం

న్యూఢిల్లీ, మే 9 పిటిఐ

ఆలిండియా ఎయిర్ ఇండియా సిబ్బంది సమ్మెకారణ వందరద్దులో పనిలేనిదిగా ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని యాజమాన్య వర్గం సంకల్పించినట్టు పౌరవిమానయాన శాఖ మంత్రి శ్రీ ఎస్. నంజప్పరెడ్డి నేడు రాజ్యసభలో తెలిపారు. అయితే నేవిగేటర్లకు ఇచ్చేవేతనాలు లేదని ఆయన అన్నారు పనిలోకి రావాలన్న పిలుపు క్రింద ఉపసంహరణారు "చట్టవిరుద్ధ"మైన సమ్మెను గత కొంత కాలంగా విరమించుకున్న నేవిగేటర్లు ఇప్పుడు యజమాన్య వర్గంతో తర్కాలు జరుపుతున్నారనికూడా శ్రీ ముల్కా గోవిందరెడ్డికి ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన చెప్పారు.

విమానాలలో ఎలక్ట్రిక్ నేవిగేటర్లను వినియోగించే ప్రతిపాదన ఉన్నదనీ అయితే దానికి విదేశమారకద్రవ్యాన్ని సమకూర్చుకోవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

నేవిగేటర్ల సిబ్బంది సమ్మెవల్ల మొత్తం ఎయిర్ ఇండియా కార్పొరేషన్‌కు 105 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అంచనా వేశారు. దాంట్లో 76 లక్షల 66 వేల రూపాయల విలువకు విదేశమారకద్రవ్యంకూడా ఉన్నది. 1820 మందిని పనిమండి తొలగించారని సివిల్ మంత్రి శ్రీ పుణాత్ తెలిపారు.

వియత్నామ్ యుద్ధంలో జాన్సన్ వైఖరిపై శాలింజర్ విమర్శ

న్యూయార్క్, మే 9 (ఎఎఫ్‌పి)

వియత్నామ్ యుద్ధం విషయంలో ప్రెసిడెంట్ జాన్సన్ మారు మాటాడకుండా తప్పుడు సలహాలను అంగీకరించారని మాజీ అధ్యక్షుడు శ్రీ కెనెడీ సలహాదారుగా పనిచేసిన ఆర్థర్ శాలింజర్ నేడు ఆరోపించారు

ప్రైవేటు వాయుకలు విదేశాలకు శాలు ఆధీనపరుచు, కెనెడీ జాన్సన్‌కు తప్పుడు పట్టిస్తున్నారని, వారు ఇంతలో అనేక సందర్భాలలో తప్పుడు తర్కాలు పట్టు రుజువైనదని శాలింజర్ నేడు చెప్పారు.

ప్రత్యేకించి ఇటలూరు లో అత్యధిక సంఖ్యలో ప్రజలు మరణించినట్టు కనిపిస్తున్నదని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఇటలీలో ఇప్పటికీ ఇటలీలో ఇంకా ఇటువంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన అన్నారు

తేలికలో రాష్ట్రపతి పాలన పొడిగింపు

తర్కానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 9 పిటిఐ

కేరళలో రాష్ట్రపతి పాలనను మరి 11 నెలలు పొడిగించేందుకు ఆమోదం తెలిపే తీర్మానాన్ని లోక్‌సభ నేడు ఆమోదించింది. ఈ తీర్మానానికి అనుకూలంగా 159 ఓట్లు రాగా 14 ఓట్లు వ్యతిరేకంగా వచ్చాయి.

ప్రధానిపై హక్కుల తీర్మానానికి అనుమతి నిరాకరణ

న్యూఢిల్లీ, మే 9 యు.పి.ఐ

జాల్నాలో జరిగిన రైతుమహాసభకు అపార మంత్రి శ్రీ మధులిమాయే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కొన్ని జాల్నా సంఘటనలు చేశారని పేర్కొంటూ ఆమెపై హక్కుల తీర్మానాన్ని పరిశీలనకు స్వీకరించడానికి స్పీకర్ నేడు నిరాకరించారు.

"లోక్‌సభ అపారం ఇక్కడ రైతులకు అపారం అని చెప్పి రైతులకు జాల్నా సభకు వెళ్ళండి" అని శ్రీ మధులిమాయే ప్రధాని అన్నట్టు అభిప్రాయంలో పేర్కొన్నారు.

ఈ తీర్మానం అందగానే తాను ప్రధానిని అడిగానని అటువంటిదేమీ అనలేదని ఆమె ఖండించగా చెప్పారని శ్రీ స్పీకరు తెలిపారు

అసత్యమైన ప్రకటన చేసి ప్రధాని మనభంగం కల్పించుతోనన్నది జాల్నా లోహియా వ్యాఖ్యానించగా స్పీకరు ఆయనను నిలిపివేశారు.

అటువంటి వ్యాఖ్యానాలు సభ గౌరవాన్ని తగ్గిస్తాయని స్పీకరు అన్నారు.

హక్కుల తీర్మానంలో పేర్కొనట్టుగా ప్రధాని తమ అంతట అనలేదని శ్రీ మధులిమాయే చెప్పారు.

పాక్ వైఖరిపట్ల రష్యా నాయకుల అసంతృప్తి

న్యూఢిల్లీ, మే 9 (పిటిఐ)

తాష్కెంట్ ప్రకటన ప్రభావం పాకిస్తాన్ తాను నిర్వహించవలసిన పాత్రవ్యాన్ని నిర్వహించకపోవడం పట్ల సోవియట్ నాయకులు అసంతృప్తి చెందుతున్నారని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు

యుద్ధవిరమణ మార్చిన తేదీల ఉపసంహరణ మొదలగు అంశాలను తప్ప తాష్కెంట్ ప్రకటనలోని ఇతర అంశాలను అమలు పరచడం జరగలేదు. మరి కొన్ని అంశాలను మరింత మెరుగుపరచుకోవలసి ఉద్దేశ్యం పాకిస్తాన్‌లో కనిపించకపోవడమే దానికి కారణమనియయన అన్నారు

తాష్కెంట్ ప్రకటనను అమలు పరచాలనేదే తమ ఆశయం అయినట్టు పాకిస్తాన్ నాయకులుముందు వ్యవహరించారని, ఆ తరువాత అభిప్రాయాన్ని వైఖరిమార్చుకున్నారనీఆయన చెప్పారు

భారత వ్యతిరేక ప్రచారం జరపడంతమ పరిస్థితి దృష్ట్యా అవసరమనే అభిప్రాయం కూడా పాకిస్తాన్‌లో ఉన్నదని అతి కూడా వారి వైఖరి మారడానికి కారణం కావచ్చునే అయన అన్నారు.

అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలపై సభా అవసరం

లోక్‌సభలో నందా ప్రకటన: అణుశక్తి కేంద్రాలనుండి సమాచారం వెల్లడికాకుండా చర్యలు

న్యూఢిల్లీ, మే 9 (యు ఎస్.ఐ-పి టి ఐ)

భారతదేశ అణుశక్తి పై అమెరికా గూఢచారి సంస్థ సమాచారం సేకరిస్తున్నదనే వార్తల దృష్ట్యా ఆ సంస్థ కార్యకలాపాలను నిరంతరంకనిపెడుతూ ఉండడం అవసరమని హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు లోక్‌సభలో చెప్పారు

డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా మరి 29 మంది ప్రవేశపెట్టిన రామ్‌అవసరమే తీర్మానంపై ప్రకటనచేస్తూ ఆయన పై విధంగా చెప్పారు

అణుశక్తి సంస్థనుండి సమాచారం బయటకు పోకుండాదని అనుమానించడం-పరిశీలనని ఆయన ఖండించారు

అమెరికా కేంద్ర గూఢచార సంస్థకు తూర్పునివాయ చివరివాయాళాలలో ఉన్నదనీ వివిధ పారిశ్రామిక సంస్థలను సమాచార సేకరణకు ఉపయోగించుకుంటున్నారనే విషయాన్ని ఇప్పటికైనా మంత్రి గుర్తించాలని శ్రీమతి రేణూ చక్రవర్తి పేర్కొన్నారు. అమెరికా గూఢచారి సంస్థ ఆశ్రయ తన కార్యకలాపాలు కొనసాగించకుండా నిరోధించగల శక్తి మనగూఢచారి సంస్థకు ఉన్నదా అని కూడా ఆయన అడిగారు

శ్రీ నందా: ఇటీవల చెల్లుబాటైనసమాచారాన్ని బట్టి మనం అప్రమత్తంగా ఉండడం అవసరం.

అమెరికా గూఢచారి సంస్థ కార్యకలాపాలు భారత-అమెరికా విద్యాసంస్థ ద్వారా జరగవని ప్రధాని హామీ ఇవ్వగలరా అని శ్రీ హేమ్‌బారువా (ఎస్. ఎస్. పి) ప్రశ్నించారు

శ్రీమతి ఇందిరాగాంధీ: అటువంటి కార్యకలాపాలేవీ జరగనివ్వము. అనవసరమని చెప్పేట్టు చూస్తాము.

శ్రీ బాబు జేవన్ కాయర్ (కమ్యూనిస్టు): అసలు అది ఎందుకు పనిచేయాలి?

ఇందిరాగాంధీ: అటువంటి కార్యకలాపాలేవీ జరగకుండా చూడడానికి కాయకల్పలు తప్పకుండా తీసుకుంటాము.

పంచాంగం

మంగళవారం మే 10

శ్రీ శ్రీ చంద్రమాన వికారినామ సంవత్సర దక్షిణాయణ వసంత ఋతౌ వైశాఖ కృష్ణపక్షే రాత్రి గం. 1-48 నిం॥ వరకు తదుపరి సప్తమి ఉత్తరాషాఢ రాత్రి (తెల్లవారుజామున) గం॥ 5-08 నిం॥ వరకు తర్వాత శ్రవణం అర్థరాత్రి ఉపరి గం. 11-37 నిం॥ వరకు తిథ్యాన్తం గం. 1-22 నిం॥ వరకు.

దినమంతయు సర్వప్రాధాన్యముగా అశుభము ఉదయము వ్యాపారం వంటి విషయములకు పెళ్ళిళ్ళకు మాత్రం ప్రయాణములకూ శుభము కాదు.

మధ్యాహ్నం పాయసదానము అశుభములు విహారం గృహారంభములకూ వ్యాపారపు ఒప్పందములకూ, గృహప్రవేశమునకు మార్పులకూ, విలువైన వస్తువుల కొనుగోలు నకూ బంధుమిత్రుల మండి పోయాపేక్షకూ శుభములు కాదు.

వ్యాపారరంగం:- బంగారము. వస్త్రాలు ఆవసరాలు, స్టాకులు పేర్లు ధరతగ్గును వెండి మాత్రం. మాత్రం వెండి యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం 10, మే 66

రాష్ట్రపతి నయబోధ: పాలకవర్గం

మండుటెండలో శీతలమలయ మారుత వీచికవలె, రాష్ట్రపతి రాధాకృష్ణన్

మొన్నరాత్రి ఆకాశవాణి ద్వారా జాతిమద్దేశించి చేసిన ప్రసంగం నిజంగా హృదయం ఉన్న ప్రతివారినీ సేద దీర్చింది. గోపాలకృష్ణగోఖలే శతజయంతి ఉత్సవ సందర్భంలో రాష్ట్రపతి ఆ ప్రసంగం చేశారు. ముక్తసరిగా ఉన్నది. ఆంగ్ల ప్రసంగపాఠం ఐదు నిముషాలకు మించి ఉండదు. వెనువెంటనే వచ్చిన హిందీ అనువాదంలో (ఇతరులు చేసినది) ఆ బిగువు, భాషాసౌందర్యం మొదలైనవేవీ లేవు. హైదరాబాద్ "అబ్జర్వర్" చెప్పిన ప్రకారం అది ఉర్దూ తర్జుమా; ఐతే హిందీకి చేరువగా ఉన్నట్లు ధ్వనించింది. ఏదియథార్థమో ఉభయ భాషాప్రవీణులు మాత్రమే తేల్చగలరు. అదటుంచి. ఆంగ్లమూలంలో లేని అంశాలను జోడించడం శోచనీయం. రాష్ట్రపతి ప్రసంగంలోనైతంచేర్పులూ. మార్పులూ చేయవచ్చునా?

గోఖలే ఔన్నత్యపు ప్రత్యేకతనువివరిస్తున్నప్పుడు నేటి జాతీయ రాజకీయాల వికృతస్థితి తలచుకుని రాష్ట్రపతి హృదయం ఎంతో బాధపడి ఉండాలి. అందువల్లనే హుందాగా, లలితంగా, ఐనప్పటికీ నిర్భీకంగా ఒకటి రెండు వాక్యాలలో నేటి పాలకవర్గానికి చురకలు పెట్టారు.

సరిగ్గా ఆ వాక్యాలే జాతి జనులను క్షణమాత్రం నేదదీర్చాయి. నేటి పాలకవర్గం ఎంత మన్నితత్వాన్ని (లేక అహంకారపూరితమైన గర్వోన్నతి అందామా?) అలవరచుకున్నదంటే- లవలేశం పద్విమర్శనుసైతం సహించదు; ఆ విమర్శకులను క్షమించదు, కార్పణ్యం వహిస్తుంది.

ఎందరెందరో అహరహమూ విమర్శించి వయబోధ చేసినేని, తత్ఫలితంగా పట్టపడి గాయపడి చివరకు మనస్సులోనే జీర్ణించుకుని బాధపడుతున్న రెండు అంశాలను మొన్న రాష్ట్రపతి ఉటంకించి మృదువుగా హెచ్చరించారు. తక్కిన విమర్శకులను వినిపించుకోవచ్చు; ఒకవేళ వినిపించుకున్నా ఆగ్రహించవచ్చు అవే అంశాలను ప్రస్తావించి నేడు సాక్షాత్తూ రాజ్యాధినేత హెచ్చరిస్తున్నారు. ఆయన వయబోధకైనా విలువనిస్తారా?

ఇష్టానుకూలతం అతి యాస. నేటి పాలకవర్గం తమ ప్రవర్తనలో, శీలంలో మార్పు తెచ్చుకోగలిగితే దశ ఏనాడో దాటిపోయింది. పరివర్తన తెచ్చుకోగల్గే సంకల్పం, నైతికశక్తి వారిలో పూర్తిగా హరించి పోయింది. మహోన్నతుల తరం గడచిపోయి మరుగుజ్జుల హాయాం దేశానికి సంప్రాప్తించింది. పతనస్థితి పరివర్తనానికి వస్తే తప్ప నేటి దిగజారుడును అరికట్టడం ఎవరితరమూ కాదు.

ఇంతకూ రాష్ట్రపతి హెచ్చరించిన అంశాలేమిటి? (1) దేశం నేడు అవ్యవస్థలో ఉంది. (2) శాసనసభలకూ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే యితర సంస్థలకూ అభ్యర్థులను నిర్ణయించే టప్పుడు సముచిత అర్హతలూ, శక్తిసామర్థ్యాలూ, నైతికంగా సచ్ఛీలం, - వాటికి ప్రాధాన్యం పోయి కులం, మత సంకుచితత్వాలే లెక్కలోకి వస్తున్నాయి. (3) లక్ష్యసాధనలో నైతిక విలువలకు పరిగణన పోయింది.

—నేటి దుస్థితికి యివి చాలావరకూ కారణాలని రాష్ట్రపతి అన్నారు. ఐతే అత్యంత సంస్కారయుతమైన భాషలో నయబోధ చేశారు.

వయోజ్ఞాన వృద్ధులైన మహోన్నతులెప్పుడూ అలాగే ప్రసంగిస్తారు. రాజకీయ పెత్తందారులవలె కటువుగా మాటాడడం వారిసంస్కారానికేవిరుద్ధం. ఐతేహృదయమున్న దేశాభిమానులకు ఆయన పలుకులు ముల్లుకులవలె గుచ్చుకోవాలి. సాక్షాత్తూ రాజ్యాధినేత ఆ విధంగా హెచ్చరించారంటే, కొందరికి కటువుగా ఉన్నప్పటికీ, చెప్పడం తన కర్తవ్యంగా భావించారంటే, పండు వయస్సులో ఉన్న ఆయన హృదయం దేశదుస్థితిని, రాజకీయ అవినీతిని చూసి ఎంతగానో క్షోభిల్లి ఉండాలి.

జీవిత సాంధ్య వేళలో ఉన్న ఆయనకు మొహమాటం, సంకోచం దేనికి? పాలకవర్గపుపోకడలనుఆయన మార్చలేరు. అది వేరే విషయం కాని, అధికృతి ఉన్న పెద్దలు ఎలుగెత్తి చాటడం అవసరం గనక, తన కర్తవ్యాన్ని నిర్వర్తించారు. పెత్తందారులు పెడచెవిని పెట్టినా, దేశం అపేదిఉన్నదికదా! ఈ దేశం క్షేమంగా, నైతిక బలసంపన్నంగా ఉండాలనీ, రాజకీయాలు ప్రాణాళితం కావాలనీ కాంక్షించే ప్రజలింకా ఉన్నారుకదా! వారినుద్దేశించి రాష్ట్రపతి మాటాడారు. అంతేగాని తన వయబోధమన్నించబడుతుందనీ, రామన్న ఎన్నికలకు అభ్యర్థుల నిర్ణయంలో కొలబద్దలను పాలకవర్గం మార్చుకుంటుందనీ రాష్ట్రపతి అనుకోరు. అంశా యథాప్రకారమే జరుగుతుంది. గెలుపు ప్రధానంగాని సచ్ఛీలం, శక్తిసామర్థ్యాలు, నైతిక విలువలు, లక్ష్యశుద్ధి,- మొదలైనవి బూజుపట్టిన కొలబద్దలు ఎవరికి కావాలి?

జయంతులూ, వర్ధంతులూ ప్రజలకు కొంత కాలక్షేపాన్ని కలిగిస్తాయి. తమ కంఠస్వరాలను వినిపించి ఉపన్యాసాలివ్వడానికి నాయకులకు అవకాశాలు దొరుకుతాయి, సెలవుప్రకటించి ప్రభుత్వ కార్యాలయాలను మూసివేయవచ్చు, అంతేగానీ, ఆ మహోన్నతులను స్మరించి, స్ఫూర్తి తెచ్చుకుని ఆదర్శజీవనం గడపాలనే అమాంసకులు పాలకవర్గంలో పెడచెవ రున్నారు?

నేటిపాలకవర్గం గాంధీజీనే విస్మరించింది. గురువునే విస్మరించినప్పుడు ఆగురువు గారికి గురువైన గోఖలే ఆదర్శాలను పాటించాలని అనుకుంటుందా? జయంతులు మాత్రం జరిపించాలి. అవి బహుళార్థసాధకమైనవి జనరల్ ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈశతాబ్దపు ప్రారంభంలో, లేదా మరికొంచెం వెనుక, జాతిని జాగరితం చేయడానికి సర్వస్వమూ త్యాగం చేసిన అమరమూర్తుల పట్ల ప్రజలకున్న భక్తిగౌరవాలను నేటి కాంగ్రెస్‌కు వినియోగించుకోవడానికి యిదొక పద్ధతి. గోఖలేవంటి మహనీయుల కీర్తిప్రతిష్ఠలు, సేవాఫలం కేవలం కాంగ్రెస్ పార్టీ సొత్తుకాదు. మొత్తం దేశానికి చెందిన చారిత్రిక యుగపురుషులు వారు అలవాడు కాంగ్రెస్‌లోకృషి చేశారంటే అప్పటి కాంగ్రెస్ ఒక పార్టీ కాదు: మహత్తర జాతీయోద్యమం.

జీవితంలోని ప్రతిక్షణాన్నీ దేశసేవ కోసం వెచ్చించి అహరహమూ స్వార్థరహితంగా కృషిచేసిన గోఖలే, తన స్మృతికి శ్రద్ధాంజలిఘటించడం కోసం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు మూసివేస్తారనీ, లక్షలాది ఉద్యోగులు సోమరితనంగా కూర్చుంటారనీ ఊహించియుండరు. నిరంతర శ్రమజీవికి సోమరితనం ద్వారా, ఊకదంపుడు ఉపన్యాసాల ద్వారా నేటి పాలకవర్గం భక్త్యంజలి ఘటించింది. ఆయన ధన్యజీవి; అదృష్టవంతుడు. నేటి పాలకవర్గాన్నీ, వారి పోకడలనూ చూడకండానే తరలిపోయారు.

రాష్ట్రఉపాధ్యాయసంఘ నగరశాఖ ఎన్నికలు

హైదరాబాదు, మే 9

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం హైదరాబాదు నగర శాఖ కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు వై. శంకరయ్య, ఎస్. వెంకటేశ్వర రావు. డి. అనుమయ్య కార్యదర్శి శ్రీటి. లక్ష్మణసింగ్ సంయుక్త కార్యదర్శులు శ్రీ జి. రాములు శ్రీమతి జయమ్మ, ఆర్థిక సంఘ కార్యదర్శి శ్రీ జి. మల్లయ్య ఆర్థిక సంఘ సభ్యులు శ్రీయుతులు కె. మదర్సన్ బురుహమద్దీన్ శ్రీమతి ఆదిలక్ష్మమ్మ.

హైకోర్టు సెక్టర్ శాఖ

రాష్ట్రఉపాధ్యాయ సంఘం హైకోర్టు సెక్టర్ శాఖ నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. నాగభూషణం, జి.నరసింహారావు కార్యదర్శి శ్రీ టి శ్రీరాములు సంయుక్త కార్యదర్శి శ్రీ హంజాఅన్సారీ, కోశాధికారి శ్రీ లక్ష్మీకాంతశుక్లా ఆర్థిక సంఘ సభ్యులు శ్రీయుతులు ఆర్.వి. అప్పారావు ఎస్. రామచంద్రరావు.

హైదరాబాదు జిల్లా శాఖ

హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయ సంఘ నూతన కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు.

అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి ఎల్. ఆంధోని వి. వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీ యం.వి. అచ్యుతరావు. ఆర్థిక సంఘ కార్యదర్శి శ్రీమతి వి పుష్ప ఆడిటర్లు శ్రీయుతులు ఎ.వి మోసెస్, పాయి రెడ్డి.

సంగారెడ్డి వీరశైవ సంఘం ఎన్నికలు

సంగారెడ్డి, మే 9

స్థానిక వీరశైవ తరుణ సమాజం నూతన కార్యవర్గానికి ఈ క్రింది వారు ఎన్నికైనారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీ ఎ. యం. శంకరప్ప శివశంకరయ్య ప్రధాన కార్యదర్శి శ్రీపాశం ఈశ్వరప్ప సంయుక్త కార్యదర్శి శ్రీ వై. యం. సంగుబాబు సహాయ కార్యదర్శి శ్రీరుద్రప్ప బసప్ప కోశాధికారి శ్రీ కె శేఖరేశ్వర్. బసహోదారు శ్రీవి. చంద్రమౌళి

ఎన్నికల సందర్భంగా ఈనెల 1వ ఉరిగిన సంస్థ వర్ధంతి సమావేశానికి శ్రీశంకరప్ప అధ్యక్షతవహించారు.

చైతన్యవంతమైన జాతికి దేహదార్ఢ్యం ముఖ్యావసరం

వ్యాయామ శిక్షణ పట్ల శ్రద్ధవహించాలని రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఉద్బోధ

పూనా మే 9 యు యన్ ఐ

ప్రజలు ఎట్టి సవాలునైనా విజయవంతంగా ఎదుర్కొనడానికై దేహదారుఢ్యం స్పష్టమైన దృక్పథం చిత్తస్థైర్యం పెంపొందించుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు ఉద్బోధించారు.

ఈ మూడు జత కూడితే తప్పనిసరైన మానవుడు కావాలనని రాష్ట్రపతి అన్నారు.

యువజనులకు వ్యాయామ శిక్షణ విషయంలో ప్రత్యేకంగా కృషి చేస్తున్న మహారాష్ట్రమండలి అనే స్వచ్ఛందసంస్థ వారి హామాజిక మందిరానికి ప్రారంభోత్సవం జరుపుతూ రాష్ట్రపతి పై విధంగా చెప్పారు

దేహ దారుఢ్యం ప్రాముఖ్యాన్ని పోక్కి చెబుతూ దేశ సమస్యలలో పెక్కింటికి ప్రజల దేహదారుఢ్యం కొరడమే మూలకారణమని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు. ఇతర చోట్ల ఒకరద్దరు చేసే పనికి ఈ దేశంలో పదిపన్నెండు మంది అవసరమౌతారు ప్రజలు దృఢకాయులుగా లేకపోవడమే దీనికి ప్రధాన కారణ అని చెప్పారు.

పై మూడు గుణాలను పెంపొందించడం నిర్వ లక్ష్యం. అధికాహారోత్పత్తి అనీ పారిశ్రామిక రంగంలో అధికోత్పత్తి పాధన అనీ, యుద్ధరంగానికి పోవడమని మొదలైన అనేక సమస్యలు నేడు ఎదురైనాయి. ఈ సమస్యన్నిటికీ శరీర దారుఢ్యం ప్రభావవంతమని రాష్ట్రపతి చెప్పారు

భారత దేశం కేవలం తత్వవిచారణలో మహోన్నత శిఖరాల నందుకొన్నదనడం సరికాదని, శరీరదారుఢ్యం విషయమైనప్పుడు వారు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇల్లారని ఆయన అన్నారు.

శరీర దారుఢ్యం ఉన్నప్పుడు మానసిక సంతృప్తి చిత్తశాంతి నిర్వర్తనగలవని చెప్పారు

మహారాష్ట్ర మండలి నిర్వహిస్తున్న కృషి దేశానికి చాలా ముఖ్యమైనదని ప్రశంసిస్తూ, మండలికి తమ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మండలితో సన్నిహిత సంబంధం కలిగిన డాక్టర్ ఆర్. పి పరంజపే మృతిపట్ల డాక్టర్ రాధాకృష్ణన్ విచారము వెలిబుచ్చారు.

మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. వి రామే తొలుత రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు.

మశూచినిర్మూలనకు ప్రపంచఆరోగ్య సంస్థకృషి

జనీవా, మే 9

1976 నాటికి ప్రపంచంలో ఎక్కడా మశూచి (స్పోటకం) వ్యాధిఅంటూ లేకుండా నిర్మూలించటానికి సాగించే అంతర్జాతీయ ఉద్యమానికి తనవంతు సహకారం ఉండగలదని అమెరికావాగ్దానం చేసింది.

ఇక్కడ ప్రపంచ ప్రజారోగ్యసంస్థ సమావేశంలో అమెరికా ప్రజారోగ్య శాఖ సర్జన్ జనరల్ విలియమ్ స్టూవర్టు ఈవాగ్దానం చేశారు. "ఇది సాధించటానికి పెద్ద కొత్తవిజ్ఞాన అవిష్కరణ లేమీ అవసరం లేదు" అన్నారాయన.

"శాస్త్రరీత్యా చెప్పాలంటే ఈవాడు స్పోటకం పోకుతున్న ప్రతి నలదర్భాన్ని నివారించవచ్చు" నన్నారాయన.

ఈవిషయంలో అమెరికా ఇదివరకే కొంతపని చేసిందని డాక్టర్ స్టూవర్టు చెప్పారు. 18 పశ్చిమాఫ్రికా దేశాలలో కోటి అయిదులక్షల మందికి మశూచిని నిరోధించే టీకాలు వేసేకార్యక్రమాన్ని పెన్సిలిటు జాన్సన్ గత నవంబరు మాసంలో ప్రకటించిన విషయం ఈయన జ్ఞాపకం చేశారు.

ప్రపంచ ఆరోగ్యసంస్థ దశవర్ష కార్యక్రమ నిర్వహణ జరుగుచుందన్నారాయన. అమెరికా పశ్చిమాఫ్రికాలో అటలమ్మ (మీజిల్స్) నిర్మూలన కార్యక్రమంలో ఇదివరకు మంచే పాల్గొంటున్నదని కూడా డాక్టర్ స్టూవర్టు తెలిపారు.

12 కోటి 60,00,000 మంది ప్రజలు నివసిస్తున్న ప్రాంతంలో మలేరియా నిర్మూలన సాధించినందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థను ఆయన ప్రశంసించారు. ఈ వ్యాధి, తిదితర అంటువ్యాధులనుకూడా మొత్తం ప్రపంచంలో నిరవశేషంగా నిర్మూలించడం జరుగుతుందని ఆయన కోళ్ళం చెప్పారు.

ప్రపంచంలో అంటువ్యాధుల కెడదను పూర్తిగా తొలగించాలంటే పరిశుద్ధమైన త్రాగునీరు, లభించినా సౌకర్యం ఉండాలన్నారు. ఇటీవల కలరా వ్యాప్తి జరిగిన ప్రదేశాలను అందుకు ఉదాహరణగా ఆయన చూపారు.

ప్రపంచంలో మంచినీటి కొరత తీర్చే కృషిలో విస్తృత అంతర్జాతీయ సహకార కార్యక్రమం ఒకటి అవసరమని ప్రెసిడెంటు జాన్సన్ గత అక్టోబరులో చేసిన విజ్ఞప్తిని ఆయన జ్ఞాపకంచేశారు.

మంచినీటి సౌకర్యాల వృద్ధి విషయంలోనూ, గాలి మలినంకాకుండా నివారించే కృషి విషయంలోను ప్రపంచ ఆరోగ్యసంస్థ పూనికతవహించాలనిడాక్టర్ స్టూవర్టు కోరారు.

అనంతరం, ఆయన ప్రపంచంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా సమస్య గురించి ప్రస్తావించారు. ఇది ఈవాడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న ఒక మేటి సమస్య అని ప్రెసిడెంటు జాన్సన్ ఇటీవల వర్ణించారు.

బలవంతాన కుటుంబ నియంత్రణను అమలుజరపటం కాక, భార్యాభర్తలకు ఈ విషయంలో సమగ్ర సమాచారం అందజేసి వారివారి ఇష్టాయిష్టాలకు వదిలేసే కార్యక్రమాన్ని అమెరికా ప్రారంభించిందన్నారు.

"మా లక్ష్యం నిర్బంధించటంగాదు ఎవరికి వారే దాని మంచి చెడులు తెలుసుకుని నిర్ణయించుకొనటంలో కావలసిన సమాచారం అందజేసి సహాయపడటం మా విధానం. కుటుంబసౌఖ్యం శిశువుల ఆరోగ్యం వ్యక్తి వృద్ధి సాధిక జీవనమంటే వాటిర్వహణే ఎవరికివారు ఆలోచించుకొని ఈ నియంత్రణం అలవర్చుకోవాలి" అన్నారాయన.

కార్వంగ గ్రామంలో స్కూళ్ళ భవనాలకు ప్రారంభోత్సవం

వాగర్ కర్నూల్, మే 9

వాగర్ కర్నూల్ పంచాయతి సమితికి చెందిన కార్వంగ గ్రామంలోని ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల భవనాలకు మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. ఆదంటు జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె రెడ్డి ఈ సెలవున ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ సర్పంచ్ శ్రీ ఎ. తిరుపతయ్య ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పి వారిని పుష్పమాలాలంకృతులనుచేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శాసన సభ్యుడు శ్రీ మహేంద్రనాథ్ అధ్యక్షత వహించారు.

సభలో వాగర్ కర్నూలు అధ్యక్షుడు పంచాయతి సమితుల అధ్యక్షులు శ్రీ యుతులు రామచంద్రారెడ్డి గోపాల్ రెడ్డి శ్రీ వి. ఎస్. గౌడ ప్రసంగించారు. శ్రీ తిరుపతయ్య వందన సమర్పణచేశారు.

భారతీయ జనసంఘ్ నారాయణ్ పేట శాఖ ఎన్నికలు

నారాయణ్ పేట, మే 9

భారతీయ జనసంఘ్ స్థానికశాఖ కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ అళిరెడ్డి, కార్యదర్శి శ్రీ జి. చన్నప్ప. సభ్యులు:- శ్రీయుతులు కె. తిమ్మన్న, జి యాదప్ప గోవిందరెడ్డి వెంకప్ప. జి. భీమయ్య జి. నారాయణ, ఎస్. విశ్వనాథ్.

ఉషా రిఫ్రిజిరేషన్ ఇండస్ట్రీస్ సిబ్బంది సంఘ ఎన్నికలు

హైదరాబాదు మే 9

ఉషా రిఫ్రిజిరేషన్ ఇండస్ట్రీస్ సిబ్బంది సంఘం (ఎ. ఐ. టి. యు. సి) నూతన కార్యవర్గానికి ఈ దిగువవారు ఎన్నికైనారు. అధ్యక్షు ఉపాధ్యక్షులు శ్రీయుతులు ఎస్. నిత్యనారాయణ రెడ్డి ఎం. ఎ రజాక్ పి. వి. లక్ష్మీనారాయణ. ప్రధాన కార్యదర్శి శ్రీ అరిఫ్ యజ్దాని సంయుక్త కార్యదర్శులు శ్రీ కమల్ నేత్ శ్రీ గజేశ్వర్, అర్గనైజింగ్ సెక్రటరీలు కె. ఎ ఖాన్ వి ప్రభాకర్. కోశాధికారి శ్రీ పవిత్రులు. కార్యనిర్వాహక సభ్యులు- శ్రీయుతులు టి ఆనారవరావు రామదాస్. గులాంఅలఖాన్. సి లింగారెడ్డి, ఎన్. ఎ. రమేశ్ సిద్దన్న. మహ్మద్ పర్వీన్ ఖాన్. ఫాతిమ్మద్ లోకేశ్వరరావు అబ్దులు మహబూబ్ పాషా. యూసుఫ్ ఖాన్ రహీమ్ ఖాన్.

జనసంఘ్ మఖ్తల్ శాఖ ఎన్నికలు

మఖ్తల్, మే 9

ఇటీవల అక్కడ జరిగిన స్థానిక జనసంఘ్ కార్యకర్తల సమావేశానికి డాక్టర్ ఎల్ వి ఎస్ శర్మ (హైదరాబాదు) అధ్యక్షత వహించారు సమావేశానికి మహబూబ్ నగర్ జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ హాన్ మహ్మద్, జనసంఘ్ జిల్లాశాఖ కార్యాలయం కార్యదర్శి శ్రీ ఎస్ కాయన్న కూడ హాజరైనారు.

జనసంఘ్ మఖ్తల్ శాఖ కార్యవర్గానికి ఈ దిగువ వారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి. నర్సింహులు శ్రీయుతులు. కార్యదర్శి శ్రీ యెదిరే మూర్తిహారాయణ. సహాయ కార్యదర్శి శ్రీ బి ప్రభాకర్ రెడ్డి. కోశాధికారి శ్రీ కె ఉమాపతి సభ్యులు శ్రీయుతులు నీలి నర్సప్ప. యం. చిన్నరాములు. చేకుర్తి కృష్ణయ్య వి. నర్సింహులు జి. హాలాయణ బి. కుర్మయ్య

పారిశ్రామిక వివాదాలను ట్రిబ్యునళ్ళకు పంపే తీరుపై ఇరువర్గాల ప్రతినిధుల విమర్శ

సిమ్లా, మే 9 (పి.టి.ఐ)

పారిశ్రామిక వివాదాలను న్యాయపరిష్కారానికి పంపించడంలో ప్రభుత్వం తన అధికారాన్ని వినియోగిస్తున్న పద్ధతిని కార్మికప్రతినిధులు యజమానుల ప్రతినిధులుకూడా నిశితంగా విమర్శించారు.

కార్మికచట్టాలను గూర్చి ఇక్కడ జరుగుతున్న చర్చాగోష్ఠిలో నిన్న ఐదు గంటలపేపు దీర్ఘమైన చర్చలు జరిపిన అనంతరం కొన్ని తీర్మాణాభిప్రాయాలకు వచ్చారు. పారిశ్రామిక వివాదాలచట్టం క్రింద, సాధ్యమైనంతవరకు ఉభయ పక్షాలు ప్రత్యక్షంగా ఒప్పందం కుదుర్చుకోవడానికి పోత్సహించవలసిన పద్ధతి న్యాయానికి అధికారం కల్పించే విధంగాను ప్రభుత్వాధికారులు ఏకపక్ష నిర్ణయాలు చేయకుండా అరకక్షేత్రవిధంగాను చట్టంలో అవసరమైన మార్పులు చేయాలి.

అవసరమైన పక్షంలో ప్రభుత్వాధికారులను ప్రతిస్థితులలో వివిధంగా వినియోగించాలనే అంశాన్ని నిర్దిష్టంగా పొందుపరచాలి. న్యాయపరిష్కారానికి వివాదాలను నివేదించేటప్పుడు, లేక అధికారంగా వివాదాలను న్యాయపరిష్కారానికి నివేదించకపోవడానికిగల కారణాలను అధికారులు విధిగా పేర్కొనేటట్టు నిర్దేశించాలి,

ఈ మార్పులను అమలుపరచడంవల్ల ప్రస్తుతం జరుగుతున్న కొన్ని ఆక్రమణలను అరికట్టడానికి వీలైనప్పటికీ దాని వల్ల న్యాయాలు పెరిగే అవకాశమున్నదని కాంగ్రెస్ అండ్ స్టీల్ కంపెనీ ప్రెసిడెంట్ డైరక్టరు ఆర్. ఎన్. పాండే అన్నారు.

పారిశ్రామిక వివాదాలను న్యాయపరిష్కారానికి నివేదించాలని నిర్ణయించే ముందుగా రెండు పక్షాల వారి వాదనలను ప్రభుత్వం పూర్తిగా వినాలని, పారిశ్రామిక శాంతి పరిరక్షణకు ఇది అవసరమని ఆయన అన్నారు.

ప్రభుత్వం తన అధికారాలను ఒక పద్ధతి ప్రకారం వినియోగించడం లేదని పక్షపాతవైఖరులను ప్రదర్శిస్తున్నదని అనేక సందర్భాలలో రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవడం జరుగుతున్నదని చర్చలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు.

ఎఐటియుసి కార్యదర్శి శ్రీ కె వాత్సవ మాట్లాడుతూ 1960లో ప్రభుత్వోద్యోగులు సమ్మె చేసినప్పుడు పారిశ్రామిక వివాదాల చట్టాన్ని వినియోగించకుండా ప్రభుత్వం మరొక అర్డినెన్స్‌ను తేవలసిన దని అన్నారు

పారిశ్రామిక శాంతి యీ చట్టం ఎంతవరకు దోహదం చేసినదనే అంశంపై పరస్పర భిన్నాభిప్రాయాలను ప్రకటించినప్పటికీ పారిశ్రామిక చటాలను ఉదారంగా అమలు పరచాలనే కార్మికులు యజమానుల ప్రతినిధులు అంగీకరించారు.

నల్లగొండ పట్టణ ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

నల్లగొండ, మే 9

రాష్ట్రఉపాధ్యాయ సంఘం నల్లగొండ పట్టణశాఖ (మున్సిపల్ సెక్టర్) నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు. అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. రామచంద్రారెడ్డి టి. సత్యనారాయణ శర్మ కార్యదర్శి శ్రీ ఎస్, సందయ్య, సహాయ కార్యదర్శి శ్రీ వి అమృతరెడ్డి. ఆర్థిక సంఘ కార్యదర్శి శ్రీ యం. శేఖర రెడ్డి. ఆర్థికసంఘ సభ్యులు శ్రీయుతులు భాజాఅహమద్దీన్. పి. రంగారెడ్డి.

ప్రజావాణి

సైదాబాద్‌లో నీటి కొరత

అయ్యా!

నగరంలోని సైదాబాద్‌లో మంచి నీటి కొరకు చాలా ఇబ్బందిపడవలసి వస్తున్నది ఈ ప్రాంతంలోని కొన్నిబస్తీలలో అసలు కుళాయిలే లేవు ఉన్న కుళాయిలలో కూడా నీరు ధారాళంగా రావడంలేదు. పైగా కొద్దిరోజుల క్రితం వరకు త్రాగేనీళ్ళు సీసాలలో అమ్మేవారు ఇప్పుడు నిర్మిత సమయాలలోనే కుళాయిలు వదులుతున్నారు

ఇక్కడ నివసించే 15 వేల మందికి నీటి ఇబ్బంది తొలగించడానికి మున్సిపల్ వాటర్ వర్క్సు అధికారులు గౌరవించదగినదిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

సైదాబాద్: అందేపాక నరహరి

* * * *

ఖమ్మంలో పాలడబ్బాల కొరత

అయ్యా,

ఖమ్మంలోని చంటిబిడ్డల పాలడబ్బాలు చీకటి బజారులో దాదాపు రెట్టింపు ధరలకుగాని లభ్యం కావడంలేదు. "అముల్" 400 గ్రాముల డబ్బా రూ 6-50 నుండి రూ 8.00 వరకు గ్లాక్సో పాలపొడి డబ్బా రూ 7.00 నుండి రూ 9-00వరకు అమ్ముతున్నారు పట్టణంలోని పాలడబ్బాల స్టాకులు ఒక పద్ధతిగా సాగిస్తున్న యీచీటివ్యాపారలో వాడకందారులు అనేక రకములైన అవస్థకు గురికావలసివస్తున్నది. చంటిబిడ్డల ఆహారమైన యీ పాలపొడి డబ్బాలను గురించి ఆయా కంపెనీలుగాని ప్రభుత్వంగాని వాడకందారులకు న్యాయమైన ధరకు లభ్యమయేట్లుచూడడం అవసరం,

ఖమ్మం; జె. సూర్యనారాయణ

* * * *

గుంటూరులో కిరసనాయిల్ కొరత

అయ్యా!

ఇప్పటికి చాలా కాలంగా కిరసనాయిల్ ఇచ్చుట కొట్లలో దొరకటం లేదు. టిన్నులు మాత్రం రు. 10/-లకు లోకు వ్యాపారస్తుల దగ్గర దొరకుచున్నవి. పర్మిట్ ఇవ్వమంటే ఆర్. డి. వి. ఆఫీసులో ఇవ్వడంలేదు. ఎక్కడ వడితే అక్కడ కొట్లలో దొరకుచున్నదని అధికారులంటున్నారు. తీరా కొట్లలోకి పోయి అడిగితే సీసా. అర సీసా ఇవ్వడం లేదు. ప్రతి వారు 10 రూపాయలు పెట్టి టిన్ను కిరసనాయిలు కొనలేరు. ఈ పరిస్థితులో సామాన్య కుటుంబీకుని అవస్థ వర్ణనాతీతంగా ఉన్నది

ఇంకా రికార్డులలాగే వారి సంగతి చెప్పనే అవసరం లేదు. గ్రామాలనుంచి వచ్చే వార్తలు వింటుంటే మరి దారుణంగా ఉంటున్నవి. సీసారుపాయి పెట్టి కొన్ని గ్రామాల్లో కిరసనాయిల్ దొరకటం లేదట!

కాపట్ల ప్రాంతంలో మంచి నీటికి కరువువచ్చినట్లే గుంటూరు జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ముఖ్యంగా గుంటూరు నగరం కిరసనాయిల్ కరువు ఏర్పడింది

అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

గుంటూరు, పి. వి. ప్రసాదరావు

రొడీషియాలో ప్రజాస్వామ్య పాలన ఏర్పాటుకై బ్రిటన్‌కు సోషలిస్టు మహాసభ విజ్ఞప్తి

స్టాక్‌హోమ్ మే 9 రాయిటర్

రొడీషియాలో ప్రజాస్వామ్యపాలన వెలకొల్పి, రాజ్యాంగ విరుద్ధమైన ప్రధాని స్మిత్ ప్రభుత్వం వేచరకుగా లొంగిపోయేటట్టు చేసేవరకు పోరాటం కొనసాగించడానికి ఆఫ్రికా జాతీయవాదులు నిన్న ఇక్కడ ప్రతిజ్ఞ గైకొన్నారు

రొడీషియాలో నిషేధించబడిన జింబాబ్వే (రొడీషియా) ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్ వారు) వాయకులు వెల్పేర్ సంకాంగ్రెస్ తన సంగంలో పైవిధంగా పేర్కొన్నారు. అంతర్జాతీయ సోషలిస్టు మహాసభలలో ఆయన ప్రసంగాన్ని ప్రతినిధులకు పంచిపెట్టారు

రొడీషియాలో అధిక సంఖ్యాకుల అభీష్టంపై ప్రజాస్వామిక పాలన మత్వరలో వెలకొల్పకపోయిన పక్షంలో బాధ్యతారహితమైన జాతి విచక్షణ విధానాలు అవాంఛనీయపాలన మస్థిరం కాగలవని ఆయన హెచ్చరించారు.

పెకింగ్‌కు సమితిలో సభ్యత్వం

సభ్యరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం ఇవ్వాలని మహాసభకు హాజరైన సోషలిస్టు నాయకులందరూ విజ్ఞప్తి

అబ్బాయిలూ కలపండి

టినోపాల్ బాల్చీడు బట్టల కోసం ఒక పేకెట్!

టినోపాల్ అన్నిటికన్న అధికంగా తెలుపు చేయును

మామూలుగా ఒక బాల్చీడు బట్టలు ఉతకండి. అయితే ఆఖరిసారి జాడించేటప్పుడు మాత్రం ఒక పేకెట్ టినోపాల్ వేయండి. మీ తెల్లని బట్టలు తళతళా మెరుస్తాయి. చీరలు, దుప్పట్లు, షర్టులు, దోతీలు ప్రతీదానికీ అదనపు తెల్లదనం వస్తుంది. టినోపాలు శాస్త్రీయ వైట్‌నర్ బట్టలకు ఏవిధంగానూ చెరపుచేయదు. అల్యూమినియం పాయిల్ పేకెట్ టినోపాల్ యొక్క నాణ్యతకు రక్షణ కలిగిస్తుంది, రేమ తగలకుండా కాపాడుతుంది.

నేడే టినోపాల్ వాడి చూడండి! ఒక పేకెట్‌తో ఒక బాల్చీడు బట్టలు తెల్లనౌతాయి. ధర కూడా తక్కువ.

25 గ్రాముల పేకెట్‌లో కూడా లభిస్తుంది

టినోపాల్. కె. ఆర్. గైగి ఎస్. ఎ. కార్. స్విట్జర్‌లాండ్ వారి రిజిస్టర్డు ట్రేడ్ మార్కు.

మహేశ్ గైగి లిమిటెడ్ పి. ఓ. బాక్స్ 965, బొంబాయి-1 బి.ఆర్

Shilpi SG.229 TEL

"మిల్లర్ల బెదరింపులకు లొంగేది లేదు"

మంత్రి ఏ. సి. సుబ్బారెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 9

బియ్యం మిల్లులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం సర్వదా సంసిద్ధంగా ఉండగలదు గాని మిల్లు యజమానుల బెదరింపులకు మాత్రం లొంగబోదని రాష్ట్ర వ్యవసాయ, నీటి పారుదల శాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

మే 16వ తేదీకి తమ కోర్కెల సంగీకరించనట్లయితే ఆహార ధాన్యోత్పత్తి సరఫరా నిలిపివేయగలమని మిల్లు యజమానులు చేసిన ప్రకటనను విలేకరులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన పై విధంగా అన్నారు.

మిల్లు యజమానుల కోర్కెలను ప్రభుత్వం తప్పక పరిశీలించగలదని, న్యాయమైన వాటిని అంగీకరించగలదని మంత్రి అన్నారు. ఉదాహరణకు ఆహార ధాన్యాలపై రెండుసార్లు అమ్మకం పన్ను పడటం అన్యాయమని, ఈ అంశం పరిశీలించదగినదేనని మంత్రి అంగీకరించారు. బియ్యం నాణ్యం గురించి నిబంధనలు పడలించాలనడం న్యాయ సమ్మతం కాదని ఆయన స్పష్టీకరించారు.

మిల్లు యజమానులు నిల్వలు విడుదల చేయ నిరాకరించినప్పటికీ ప్రభుత్వం సరఫరా నిరంతరాయంగా సాగేట్టు చూడగలదని. ప్రస్తుతం ఉన్న 220,000 టన్నుల బియ్యం మరో నాలుగు మాసాలవరకు సరిపోగలదని ఆయన అన్నారు.

కిలో.బిటిని గోధావరి డెల్టాకు మళ్లించడంపైపొరుగున్న "కుసవాగ్వి వారం" విషయంలో తాను జోక్యం చేసుకోదలచుకోలేదని శ్రీ ఏ సి సుబ్బారెడ్డి అన్నారు చీఫ్ ఇంజనీరు ఈ వ్యవహారం విషయంలో సాంకేతిక సంబంధమైన కారణాలను వివరిస్తూ ఇదివరకే ప్రకటన చేసారని ఆయన అన్నారు.

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో సమ్మె కారణంగా నాగార్జున సాగర్ ఆనకట్ట పని నిలిచిపోయినందుకు మంత్రి తన ఆందోళనను వ్యక్తపరచారు. సమ్మె చట్టబద్ధం కాదని ప్రభుత్వం ప్రకటించి కార్మికులు పనిలో ప్రవేశించగలరని ఆయన తన అభిప్రాయాన్ని ప్రకటించారు.

ప్రాజెక్టుపని ఇరవై నాలుగు గంటలు సాగుతున్న సమయంలో ఫ్యాక్టరీ కార్మికుల సమ్మెవల్ల 10 రోజులు పని నిలిచిపోవడం సామాన్యమైన నష్టం కాదని ఆయన అన్నారు.

జూన్ లో కీలక ఎత్తిపోతల పథకాలకు నీరు సరఫరా కార్యక్రమాన్ని నిర్ణయానికి విధా తం కలుగగలదని మంత్రి చెప్పారు

ఇతరత్రా నుండి సిమెంటు అందడానికి ఇంకో రెండు మూడు రోజులు పట్టవచ్చునని ప్రాజెక్టు పరిపాలనాధికారి శ్రీ జి. వి. నరసింహారావు అన్నారు. అవకట్టవని ఇంకా ప్రారంభం కాలేదు.

కోక్టాంగ్ శిఖరారోహకుల జట్టుకు బొంబాయిలో స్వాగతం

బొంబాయి మే 9 పి.టి.ఐ

గతవారంలో పశ్చిమ సిక్కిం లో నికొక్టాంగ్ పర్వత శిఖరాన్ని అధిరోహించిన అఖిల భారత మహిళా పర్వతారోహకుల బృందానికి చెందిన నలుగురు మహిళలకు బొంబాయి పౌరులు నేడు విక్టోరియా టెర్మినస్ స్టేషన్‌లో ఘన స్వాగతం యిచ్చారు. మహిళా పర్వతారోహకుల బృందంలోని జార్జి లింగు నుండి నలుగురు సభ్యులు ప్రయాణం చేసిన హౌరా బొంబాయి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ ప్లాట్ ఫారంవద్దకు వస్తుండగానే ప్లాట్ ఫారం మీద వేచి ఉన్న ప్రజా సమూహం హర్షధ్వానాలు చేశారు. ఈ జట్టుకు నాయకత్వం వహించిన మిస్ పుష్పఅథవాలిని ఆమె పతినిధి డాక్టర్ మీనా అగర్వాల్ ను మిగిలిన ఇద్దరు సభ్యులు మిస్ గిరాబాయ్, మిస్ ప్రవీణ్ శర్మనువుష్పమాలాలంకృతులను చేశారు మిస్ అథవాలి విలేకరులతో మాట్లాడుతూ కొక్టాంగ్ పర్వత శిఖరం 20,166 అడుగుల ఎత్తునఉన్నదనీ, కొత్త పర్వతశిఖరాలను అధిరోహించడానికి తాము నిర్ణయించుకున్నట్లు ఆమె తెలియ చేసారు ఈ కార్యక్రమం కొనసాగడానికి ఆర్థిక సహాయం కూడ అందుబాటులో ఉండాలన్నారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీ విజ్ఞప్తి

కలకత్తా మే 9 పి.టి.ఐ

అత్యవసర పరిస్థితిని వెంటనే తొలగించాలని, ఇక్కడ నమోదైన అతివాద కమ్యూనిస్టు పార్టీ పోలిట్ బ్యూరో నేడు విజ్ఞప్తి చేసింది.

ద్రవ్యవినియోగ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 9 (పి టి ఐ)

రైల్వేలు మినహా కేంద్ర ప్రభుత్వ శాఖలకు 12 వేల కోట్ల రూపాయల వ్యయాన్ని అనుమతిస్తున్న ద్రవ్య వినియోగ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

కేంద్ర ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. భగత్ ఈ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ విదేశీ సహాయ నిరాకరణవాదుల ఫ్యాక్టరీల ఏర్పాటువిషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సమర్థించారు.

దేశాన్ని ఇతరులకువిక్రయిస్తున్నారని ఆరోపణ చేస్తున్న వారిని తీవ్రంగావిమర్శిస్తూ ఈ దేశం చాలా పెద్దదనీ ఇంత పెద్ద దేశాన్ని ఎవరు విక్రయించ జాలరని శ్రీ భగత్ అన్నారు.

పూర్వపు ప్రజాశిక్షణ కోసం విదేశీ సహాయం స్వీకరించిన విధంగానే పాలు గవ ప్రజా శిక్ష విషయంలో కూడా తగు విధంగా అభివృద్ధి సాధించిఅభివృద్ధి రేటులో పెరుగు దలమ పరిశ్రమలకు జ్యాలు సాధించ డానికి విదేశీ సహాయం అవసరమని శ్రీ భగత్ అన్నారు.

దేశంలో అంతరంగిక వనరుల అభివృద్ధికి మనకుగల సర్వశక్తులు వినియోగించి కృషిచేస్తున్నామని మన దేశంలో అన్నివర్గాలు మాత్రమేగాక విదేశాలు సైతం గుర్తిస్తున్నాయని దిగుమతులు కనీసస్థాయికి తగ్గి లాభం దిగుమతి చేసుకోవలసిన సామగ్రిని బదులు వినియోగించడానికై దేశంలోనే సామగ్రిని ఉత్పత్తిచేయడానికి పూనుకున్నాము అయినప్పటికీ స్వయం సమృద్ధి సాధించడానికి కొంతవ్యవధి అవసరమౌతుందని శ్రీ భగత్ అన్నారు.

ఎరువుల ఫ్యాక్టరీల స్థాపన గురించి ప్రభుత్వ విధానాన్ని సమర్థిస్తూ "ప్రపంచంలో వివిధ దేశాలలో ఎరువుల పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు అభివృద్ధినుండి ప్రయోజన పొందడానికే ప్రభుత్వం ఈ విధానం అవలంబించిందనీ దేశ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలేవీ గైకొనలేదని ఈ విధానంవల్ల రైతులకు ప్రస్తుతధరకంటె తక్కువధరకు ఎరువులు లభిస్తాయని, సమర్థవంతంగా పంపిణీ జరుగుతుందని" శ్రీ భగత్ చెప్పారు.

గోఖలే జయంతి

(1వ పేజీ తరువాయి)

ప్రజను గురించి చెప్పారు. ఆయన జీవితం మూర్తీభవించిన త్యాగం అన్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రసంగిస్తూ గోఖలే రాజకీయాలలో అధ్యాత్మిక విలువలకు పాటింపు ఉండేటు చేయడానికి ప్రయత్నించారనీ ఆ కారణంగానే గాంధీమహాత్ముడు గోఖలే తనకు రాజకీయ గురువు అని చెప్పుకొన్నారని అన్నారు.

శ్రీ బాలిలాల్ గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ నిర్బంధ ప్రాథమిక విద్యను వ్యావ్రతేయడమే గోఖలేకు మనం నిర్మించగల స్మారక చిహ్నం అన్నారు.

స్వామి రామానంద తీర్థ మాట్లాడుతూ దేశాత్మ గోఖలే రూపంలో ఆవిష్కారమైనదన్నారు

మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీదేవి, వివేకవర్ధని కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వి సాత్వల్కర్ కూడా ప్రసంగించారు

శ్రీయుతులు కళావేంకటుల నరసింహశాస్త్రి, కందాల్ ప్రసాద్ కందాల్ గురుచరణదాస్ వక్తృత్వగోఖలేనుస్మరిస్తూ రచించిన పద్యాలు చదివారు.

చీఫ్ సెక్రెటరీ శ్రీ కె. ఎస్. అనంతరామన్ వందన సమర్పణచేసారు

శంకరాచార్యస్వామి నేడే కీసరకు రాక

మేడ్చల్ మే 9

శృంగేరి పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్య స్వాములవారు రేపు మంగళవారం సాయంత్రం 7 గంటలకు కీసర క్షేత్రానికి విజయం చేస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు అక్కడే ఉంటారు కీసర క్షేత్రానికి సికిందరాబాద్ నేపథ్ నుండి మే 10 సాయంత్రం 8 గంటలనుండి బుధవారం సాయంత్రంవరకు ప్రత్యేకంగా ఆర్. టి. సి. బస్సులు నడుస్తాయి

ఎకరానికి 40 క్వింటాళ్ల గోధుమలు

ఉత్తరప్రదేశ్ రైతు స్థాపించిన కొత్త రికార్డు

డెహ్రాడూన్ మే 9 పిటిఐ

ఉత్తరప్రదేశ్ సరిహద్దు జిల్లా ఉత్తరకాశీకి చెందిన ఒక రైతు అత్యధికంగా గోధుమ పంటతీయడంలో కొత్త రికార్డును స్థాపించాడు. శ్రీ కుందన్ సింగ్ అనే ఈ రైతు ఎకరానికి 40 884 క్వింటాళ్ల గోధుమలు పండించాడు. ఇదివరకటి రికార్డు 28 48 క్వింటాళ్లు.

అదేజిల్లాకు చెందిన శ్రీ కారాసింగ్ అనే మరొకరైతు పరిమాణం తీయడంలో రికార్డు స్థాపించాడు.



BSC

ఉత్పత్తిచేయువారు: బాటా షూ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

చూపులందు మంచిది
నడచుటకు మంచిది
మన్నుటలో మంచిది



యన్. సి. సి. శిక్షణను పాఠ్య విషయాలలో చేర్చాలనే ప్రతిపాదనపై పరిశీలన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 9

యన్. సి సి శిక్షణను పాఠ్యవిషయాలలో చేర్చాలని ఆంధ్రవిశ్వ విద్యాలయ బోర్డు యోచిస్తున్నదని యన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ నేడు చెప్పారు.

నేషనల్ కేడెట్ కోర్ పర్యవసమ్రగంగా సాఫల్యవంతం రూపొందినదనీ యువజనుల సర్వతోముఖాభివృద్ధి అనే లక్ష్యాన్ని ఎన్. సి సి. సాధిస్తున్నదని ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ అన్నారు.

నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ త్వరలో పదవీవిరమణ చేయనున్నారు.

యన్. సి సి. మన దేశంలోని యువజనులకు, కదంకదం కలుపుతూ ముందుకు అడుగువేయడం నేర్పినది. కార్యదక్షతను ఎరిగి ప్రవర్తించడం, క్రమశిక్షణ దేశసేవానుశక్తి కారిలో కల్గించినది.

యువజనులకు సైన్యంలో పదవులు చూపించడం యన్. సి. సి. లక్ష్యంకాదనీ, యన్. సి. సి. కేడెట్ల సంఖ్య చాలా పెరిగిపోయినదికాబట్టి వీరినందరినీ సైన్యంలో నియమించడం సాధ్యంకాదని ఆయన అన్నారు.

యన్. సి. సి. ఉద్యమం క్రమంగా గ్రామాలకు కూడా వ్యాపించినదనీ, జూనియర్ డివిజన్ (పూర్వం ఎ.సి.సి.) ప్రస్తుత సంఖ్య 6 లక్షలనీ రాబోయే ప్రణాళికాంతానికి ఈ సంఖ్య 15 లక్షలకు పెరుగుతుందనీ. అదేవిధంగా ప్రస్తుతం 11 లక్షలు మాత్రమే గల సీనియర్ డివిజన్ సంఖ్య కూడా పదిహేను లక్షలకు పెరుగుతుందని ఈ విధంగా రాబోయే ప్రణాళిక ముగిసేనాటికి దేశంలో కళాశాల విద్యార్థులలో మూడికి మూడుపాళ్లు హైస్కూల్ విద్యార్థులు యన్. సి సి. శిక్షణ పొందుతారని మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ చెప్పారు

పౌర రక్షణ కార్యకలాపాలతోపాటు, అత్యవసరపరిస్థితి ఏర్పడినప్పుడు మాత్రమే యన్. సి. సి. ని ఉపయోగిస్తారనీ, దేశంలో అంతరంగికంగా ఏర్పడిన కల్లోలాలు అల్లర్ల సందర్భంలో శాంతి భద్రతల పరిరక్షణకు యన్. సి సి. ని వినియోగించరని మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ చెప్పారు

యన్. సి సి. డైరెక్టర్ జనరల్ పదవినుండి విరమిస్తున్న మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ఈ పదవిని స్వీకరిస్తున్న మేజర్ జనరల్ డి. ప్రేమ్‌చంద్ గౌరవార్థంయన్. సి సి. రాష్ట్రవిభాగం నేడు విందు చేసినది.

మేజర్ జనరల్ వీరేంద్రసింగ్ ఈ సందర్భంలో తనకు సమర్పించిన వజ్రాన పత్రానికి సమాధానమిస్తూ తాను ఈ పదవిని నిర్వహించిన ఎనిమిదేళ్ళ వ్యవధిలో యన్. సి. సి బహుళవ్యాప్తిచెందినదని అన్నారు.

భారత-పాక్ సంఘర్షణ సందర్భంలో యన్. సి. సి. శిక్షణనిర్వహించిన పాత్రను ఆయన శ్లాఘించారు,

సిమెంట్ ఫ్యాక్టరీలో సమ్మె విరమణ

హైదరాబాద్ మే 9 (యు. ఎన్. ఐ)

రామకృష్ణ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు సమ్మెను విరమించారు.

రెండవషిఫ్టు నుండి కార్మికులు పనిలోకిరావడం ప్రారంభించినట్టు ఇక్కడికి చేరిన అధికార సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఫ్యాక్టరీ సమ్మె ఫలితంగా నాగార్జున సాగర్‌కు సిమెంటు సరఫరా లేక పని ఆగిపోయింది. ఫలితంగా 30 వేలమంది కార్మికులు పనిలేకుండా ఉండవలసి వచ్చింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జోక్యం ఫలితంగా సమ్మె విరమణ జరిగినట్టు తెలుస్తున్నది.

పచ్చే సెప్టెంబర్‌లో కామరాజ్ అమెరికా సందర్శించే సూచన

న్యూఢిల్లీ, మే 9 (పి టి ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ వచ్చే సెప్టెంబర్ నెలలో అమెరికా సందర్శించవచ్చు. ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు తనను కలుసుకున్నప్పుడు శ్రీ కామరాజ్ ఈ విషయాన్ని ఆయనకు చెప్పినట్టు తెలుస్తున్నది

శ్రీ కామరాజ్ జూన్‌లో యుగోస్లావియా, సోవియట్ యూనియన్ సందర్శిస్తారు.

నికిందరాబాదులో గీతాయజ్ఞం నేడే ప్రారంభం

నికిందరాబాదు మే 9

కాళహస్తి శ్రీ శుక్రబ్రహ్మాశ్రమం వ్యవస్థాపకులు వేదాన్తకేసరి సంపాదకులు శ్రీ విద్యాప్రకాశానంద గిరిస్వామి జీ ఈ నెల 10వ తేదీ నుండి 29వ తేదీ వరకు మహబూబ్ కాలేజి హైస్కూలు ఆవరణలో 21వ గీతాయజ్ఞాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంలో ఆయన భగవద్గీతపై తెలుగులో ఉపన్యాసాలు ఇస్తారు. శ్రీ వారి ఉపన్యాసాలు రోజూ సాయంత్రం 6-30ల నుండి రాత్రి 8 గంటల వరకు జరుగుతాయి.

ఉదయం 6-30ల నుండి 8 గంటల వరకు శ్రీవ్యాసాపరమేశ్వరి దేవాలయంలో గీతా పారాయణము యోగవాసిష్టము ప్రవచనము జరుగుతాయి శ్రీ విద్యాప్రకాశ సందగిరిస్వామిజీ యోగవాసిష్టము తెలుగులోకి అనువదించడమేకాక గీతామకరందాన్ని రచించారు. శ్రీ స్వామిజీ ఇదివరకు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోను మైసూరు మద్రాస్ రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలలోనూ గీతా యజ్ఞాలను నిర్వహించి గీతా ప్రబోధంచేశారు

పచ్చల సర్కుడగ్రామ యువజన మండలి ఎన్నికలు

అర్మూర్ మే 9

అర్మూర్ తాలూకా పచ్చల సర్కుడ గ్రామంలోని శాస్త్రి యువజన మండలి కార్యవర్గానికి ఈ దగువ వారు ఎన్నికైనారు అధ్యక్షుడు శ్రీ జ్ఞానేశ్వరరావు, కార్యదర్శి శ్రీ ఎన్. గంగాధర్, కోశాధికారి శ్రీ టి. మధుసూదన్, ఈ క్రింది వారు సభ్యులుగా ఎన్నికైనారు శ్రీయుతులు జి. గంగారెడ్డి ఎల్. భూమయ్య ఎన్. కిష్టయ్య జి నారాయణరెడ్డి యం. గంగాధర్, నారాయణసింగ్ రాజారెడ్డి ఎన్. బుచ్చయ్య టి. మదర్శన్. టి. నారాయణ ఎన్ గంగాధర్, కె. లక్ష్మీనారాయణవెంకట రమణయ్య, శ్యామల్, వయ్యాజ్ శేఖర్, యం, నారాయణ, యం గంగాధర్, అనంతరావు ఎన్. గంగాధర్, కె సుదర్శన్ కై. కెంకల్.

"యూనిట్లు కొనండి"

పెట్టుబడి భద్రమైనది నమ్మకమైనది

యూనిట్లలో పెట్టుబడి పెట్టండి. మీకు మంచి ఆదాయం వస్తుంది. వస్తాదులకిగే ప్రమాదం తక్కువ (గత సంవత్సరం నాటికి 6.1 రేటు చొప్పున ఆదాయం పంచి పెట్టడం జరిగింది)

- యూనిట్లు భద్రమైనవేగాక మీ పెట్టుబడి పెరగడానికి తోడ్పడుతాయి.
- కాన్ని యితర పెట్టుబడులవలెగాక, యూనిట్ల వల్ల మీకు పన్ను రియాయతీలు ఇవ్వబడుతాయి.)
- మీకు డబ్బు అవసరమైనప్పుడు యూనిట్లను సులభంగా వగదుగా మార్చుకోవచ్చు.

అడ్రసు మార్పు

యూనిట్ హోల్డర్లు తమ అడ్రసులో ఏదైనా మార్పు వున్నట్లయితే, ఆ విషయాన్ని 1966 జూన్ 30 వ తేదీలోగా బొంబాయిలోని యూనిట్ ట్రస్ట్ యొక్క ప్రధాన కార్యాలయానికి తెలియజేయవలసిందిగా కోరబడుతున్నారు. ఈ విధంగా చేసినట్లయితే వారి సరియైన అడ్రసులు ఆదాయపు వంపీజీ వారంట్లు పంపడానికి వీలుకలుగుతుంది.

యూనిట్లలో ఇప్పుడే పెట్టుబడిపెట్టండి! ఈ సంవత్సరం యింకా యెక్కువ ఆదాయం వచ్చే అవకాశాలున్నాయి!

ప్రధాన బ్యాంకుల అన్ని శాఖలలోనూ మీరు యూనిట్లు కొనవచ్చు.

యూనిట్ ట్రస్టులో పెట్టుబడి పెట్టండి—ఇది ఉత్తమమైన పెట్టుబడి

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా

బొంబాయి లైఫ్ బిల్డింగ్, 45, వీర్‌నారిమన్ రోడ్డు, బొంబాయి-1.

రిజర్వు బ్యాంకు బిల్డింగ్, సౌత్ బీచ్ రోడ్డు, ఫోర్ట్ సెంటర్, మద్రాసు-1.

8, కౌన్సిల్ హౌస్ స్ట్రీట్, కలకత్తా-1.

DA-66/110

పెండ్లికన్న ముందు

పెండ్లి అయినాక మీ కాపురం సుఖమయం కావడానికి ఈ పెళ్లి కాకముందే మీ పురుషత్వ సంబంధము లోపములు, రోగములు పరిష్కరించుకోండి. ఈ పంచవత్సరముల అనుభవముతో, పరిశోధనముతో కొండ దివ్య జౌషధి (GOVT. REGD.) గారిని సంప్రదించి తగు సలహా పొందండి. మీకెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతోపాటు విద్యుద్ధ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా మంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9 వరకు

మేనేజర్
కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము)
మొఘల్‌పురాహాల్ రోడ్

16వ వారం!

పేటెంటు:
గంగారామ్ గార్డాస్
పోష్టు: సిరిసిల్ల

మీరు తప్పకుండా ఆశ్చర్యం పొందుతారు

అనేక సంవత్సరాలుగా పరమాల బలహీనత అతి తరి ముఖ్యాధికారులతో మీరు బాధపడుతూ నిరాశ చెందినట్లయితే వెంటనే ప్రఖ్యాతి గాంచిన డాక్టరి రామపుత్ర వారితో సంప్రదించి మందు వేసుకొనిన యెడల మొదటి రోజునే మీకు గుణము కల్గును. వేడి సంప్రదించండి

సమయం ఉదయం 8-00 నుంచి
సా॥ 8-00 గంటల వరకు
ఆదివారం కూడా డిస్పెన్సరీ తెరచి ఉంచబడును.

జగజీత్ డిస్పెన్సరీ
గాంధీజీ విగ్రహమునకు దగ్గరగా
దర్గా యూసుఫియన్ వెనుక
మ్యూ ఆగాపురా రోడ్,
హైదరాబాద్ - ఆం.ప్ర.

బహిరంగ వేలం

తిరుపతిలోని పరిశ్రమలశాఖ వారు, పమ్పులను 20-5-66 తేదీన ఉదయం 10 గంటలకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 జి. ఎస్. పి. పి. కడప, పెద్దూరుపోష్టు, ఆదిలాబాద్ జిల్లా వారు కడపలోవున్న జనరల్ స్టోర్స్ వద్ద బహిరంగ వేలం వేస్తారు.

1. వాటర్ ప్యూరిఫికేషన్ యూనిట్, మిలిటరీపైపు —1
2. ఫోర్డు వాటర్ టాంకర్ 800 గ్యాలన్ల ప్రమాణం —1
3. 5 టన్నుల పెట్రోలు డాడ్జి —1
4. గ్యాస్ ప్లాంటుతో చవర్లెట్ బండి —1
5. మిలిటరీపైపు ఫోర్డువారి —1
6. 10 టన్నుల మ్యాక్ ట్రక్కు —6
7. జి. ఎమ్. సి. డంపర్-3 టన్నుల నుంచి 5 టన్నుల వరకు —2
8. మారిస్ కమర్షియల్ టిప్పర్ —2
9. హోర్టికల్-7 టన్నులు —3
10. డిసెల్ డాడ్జి-5 టన్నులు —1
11. చవర్లెట్ వ్యాన్-1942 నమూనా —1
12. పెట్రోల్ డాడ్జి వ్యాన్-5 టన్నులు —1
13. ఫోర్డు వి. 8, 1948 నమూనా —1
14. క్రిస్లర్ పెడెన్ కారు-1932 నమూనా —1
15. ఒక్కొక్కటి 8 టన్నులున్న జరన్ ప్రొపెల్లర్లు —8
16. 1.5 కి. వా. జనరేటింగు సెట్టు —4

పిటన్నిటిని కడపలోవున్న జనరల్ స్టోర్స్ యార్డులో శాఖాలయం పని వేళలయందు వచ్చి చూసుకోవచ్చును.

అమ్మకం షరతులు

1. పాటలో పాల్గొన దలచినవారు ధరావతుగా 500/- హుసాయిలను కార్యనిర్వాహక ఇంజనీర్, కన్స్ట్రక్షన్ డివిజన్ నెం. 1, కడప, వారికి వేలం జరిగేరోజున చెల్లించాలి.

2. సాధారణంగా అందరికంటే ఎక్కువపాట పాడినవారికి అమ్మడం జరుగుతుంది. కాని అమ్మకం నిర్వహించే అధికారి ఏ కారణం చూపకుండా త్రోసివుచ్చే అధికారం వారికి వున్నది.

3. ఇతరుల ధరావతు వాపసుచేయబడును, పాటలో నెగ్గినవారి ధరావతు మాత్రం వాపసు చేయబడదు.

4. సరియైన అధికారి ధృవపరుస్తేనే తప్ప అమ్మకం పూర్తికాదు. ఏ కారణం చూపకుండా ధృవపరచకుండా వుండే అధికారం ఆ అధికారికి వున్నది.

5. పాట పూర్తయిన తర్వాత పాటలో నెగ్గినవారు అక్కడి కక్కడే పూర్తి మొత్తాన్ని చెల్లించి పరుటను తీసుకు వెళ్లాలి!

6. పైన తెలిపిన 5 షరతులను పాటించని పక్షంలో పాటలో నెగ్గిన వారు తమ ధరావతును కోల్పోవుదురు, అమ్మకం రద్దుచేసి తిరిగి పరుటను వేలం వేయబడును.

(సం) ఎస్. పరిజాకర్.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి.
కన్స్ట్రక్షన్ డివిజన్ నెం. 1 జి.ఎస్.పి.పి.
కడప, ఆదిలాబాద్ జిల్లా.

విదేశీసంస్థలకు ప్రైవేటు ఎరువుల ఫ్యాక్టరీలలో మాత్రమే అధికవేర్లు

రాజ్యసభలో మంత్రి శ్రీ అలగేశన్ వివరణ

న్యూఢిల్లీ, మే 9 (యు. ఎన్. ఐ.) ప్రభుత్వరంగంలో ఏర్పాటుచేసే ఎరువుల కర్మాగారాలలో విదేశీ పెట్టుబడిదారులకు మెజారిటీ షేర్లు అప్పజెబుతామని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నేడు రాజ్యసభలో పునరుద్ఘాటించారు.

శ్రీ ఎం. పి. భార్గవ ప్రతిపాదించిన తాత్కాలిక తీర్మానానికి సమాధానం దయిస్తూ, ప్రైవేటురంగంలో ఏర్పాటుచేసే రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీలలో విదేశీ పెట్టుబడిదారులు అధిక భాగం షేర్లు వేసుకోవడాన్ని ప్రభుత్వం అనుమతించగలదని ఆయన వివరించారు.

ప్రభుత్వితరవిభాగాలనుమార్చుకోవడం లేదనీ అయనన్నారు. అలాగే ఇతర ప్రైవేటు పరిశ్రమలలో విదేశీ పెట్టుబడిదారులు అధికభాగం షేర్లు ఉన్నాయని, ఇదిలోత్తిగా అవసరం లేస్తున్న విధానంకాదని అయనచెప్పారు.

మధ్యతరగతి వద్ద ఏర్పాటు చేయబోయే ఎరువుల ఫ్యాక్టరీలలో అధికభాగం షేర్లు భారతీయులకు దేశరక్షణ పట్టుపట్టినదనే వార్తపై ప్రభుత్వ అభిప్రాయాలను గూర్చి వివరిస్తూ "ఎట్టి పరిస్థితిలోను అందుకు అంగీకరించడం జరగదని శ్రీ అలగేశన్ స్పష్టం చేసారు.

ఫర్టిలైజర్లలో విదేశీ పెట్టుబడి, విదేశీ రసాయనాలపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం గైకొనగలదని ఆయన చెప్పారు.

భారతదేశంలో ఆహారోత్పత్తి పెంచడానికి జరుగుతున్న కృషిలో అత్యధ్యానంగా ఎరువుల పరిశ్రమను అభివృద్ధి చెస్తుకోవలసినంతగా సాధించే యగలమని ప్రపంచ బ్యాంకు ప్రభుత్వానికి హామీ ఇచ్చినది

అధికవాటాలుగల భాగస్వామిగా పాల్గొనవచ్చిన పక్షంలో ఎరువుల పరిశ్రమ అభివృద్ధికి విదేశ ప్రైవేటు పెట్టుబడులు బాగా దోహదం చేయగలవని ప్రపంచ బ్యాంక్ మాటించినది ఇందుకు అవసరమైన రూపాయి మారక ద్రవ్యాన్ని కూడా అందచేయాలని బ్యాంక్ మాటించినది.

ప్రభుత్వం యీ మాటలను జాగ్రత్తగా పరిశీలించినదని శ్రీ అలగేశన్ చెప్పారు విదేశ ప్రైవేటు పెట్టుబడిదారులు నిర్దిష్టమైన ప్రతిపాదనలతో ముందుకు వచ్చిన పక్షంలో రూపాయి మారక ద్రవ్యంకోసం వారిని వెనుకకు పోనివ్వమని మంత్రి చెప్పారు.

కార్మిక సంఘాల నమోదు

హైదరాబాద్, మే 9

భారత కార్మిక సంఘాల చట్టంక్రింద ఈ దిగువ సంఘాలు నమోదైనవి

శ్రీ వాసుదేవ్ గౌడ్ అధ్యక్షుడుగా శ్రీ ఎ. అబ్దుల్ కరీం ప్రధాన కార్యదర్శిగా పంజాగుట్టలోని టీడీ తయారీ కార్మిక సంఘం.

శ్రీ ఎ. సుందరరావు అధ్యక్షుడుగా శ్రీ పి. సుబ్బయ్య ప్రధాన కార్యదర్శిగా హైదరాబాదులోని హైదరాబాదు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిబ్బంది సంఘం.

శ్రీ కె. ఎస్. మహేంద్ర అధ్యక్షుడుగా, శ్రీ ఎ. యాదగిరిరావు ప్రధాన కార్యదర్శిగా బంటియ స్టీల్ ఇండస్ట్రీస్ సిబ్బంది సంఘం.

కువాయిట్‌లో అరాచక పరిస్థితి సృష్టిస్తున్నట్టు విదేశీయులపై ఆరోపణ

కువాయిట్, మే 9 (ఎ.ఎఫ్.పి) దేశంలో "అరాచక" పరిస్థితులు కల్పించడానికై రహస్యంగా రాజకీయ పార్టీలు ఏర్పాటు చేయడానికి యత్నించిన విదేశీయులను అరెస్టు చేయడం దేశంనుండి బహిష్కరించడం జరిగినదని కువాయిట్ రక్షణ హోమ్‌శాఖమంత్రి షేక్ పాద్ అల్ అబ్దుల్లా నిన్న చెప్పారు.

కువాయిట్ ప్రభుత్వాన్ని కూలదోయడానికి కుట్రపన్నిన ఏ పథకం బయట పడినదనీ, దానిని పురస్కరించుకుని విదేశీయులపై ముఖ్యంగా పరియాత్నం, పాలస్తీనా దేశాలవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారనీ అధికార వర్గాలవారు చెప్పారు.

కూనవరం సమితి గ్రామాలలో పన్ను పూర్తిగా వసూలు

(ఆంధ్రభూమి విలేకరి)

ఖమ్మం, మే 9

కూనవరం పంచాయతి సమితిలోని గొరికేలివేట, త్రిపుర పెంటపాడు, కొత్త గూడెం, గన్నవరం, ఎడుగురాళ్ళపల్లి, పేగ, తుమ్మల గ్రామపంచాయతీలు 1965-66 సంవత్సరంలో పన్ను లు పూర్తిగా వసూలుచేసినవి.

ఆకాశవాణి — బుధవారం 11-5-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం కార్యక్రమవివరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాక్తి ముక్తావళి 6-60 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 టి. మలోచన: వీణ 7-45 జాపూరాన్: ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 జాపూరాన్: ఖయాల్ 9-00 బాలావరణ మూచన ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడమండి కిలే) 1-00 మహిళామజాం స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రపథ్ పే 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మూచన, మగం వంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కన్నడ పాటలు 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం 5-50 వద్యపఠనం 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్, కడపటి మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 సమ్మిశ్రాంశం 6-30 వ్యావహారిక విషయాలు (విజయవాడమండి కిలే) ధరలు బాలావరణము 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 చిత్రసీమ 7-45 శాస్త్రకళ: మన కర్తవ్యం ప్రసంగం 7-55 విరామ సంగీతము 8-00 మహాభారత విశ్వాంతర భారతి 8-30 మగం వంగీత్ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 హిందూస్థానీ సంగీతం 10-00 దవరకే (ఉర్దూలో కార్యక్రమము) 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 బాలావరణ మూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోహెర్జ్)

విశాఖపట్నం

334.6 మీ (980 కిలోహెర్జ్)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3355 కిలోహెర్జ్)
(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 9-00 హైదరాబాదు ఎ వరె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోహెర్జ్)

3-00 హైదరాబాదు ఎ వరె 9-00 బాలావరణ మూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)
(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదీ ఎ వరె 2-10 గానమధ 2-20 హైదరాబాద్ ఎ వరె 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా॥ 6-30 హైదరాబాదు ఎ వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వరె 9-30 హైదరాబాద్ ఎ వరె 9-45 టి. మలోచన వీణ 10-30 హైదరాబాదు ఎ వరె 10-35 బాలావరణ మూచన చేటిశాసన అవగణమను, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-00 వందేమాతరం, సుప్రభాతం ప్రసార వివరాలు 6-10 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి కిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మాక్తిముక్తావళి 6-50 వాద్య సంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ వరె 7-45 మంద్రవంగీత్ 8-00 ఆంగ్లంలో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వరె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 మహిళామజాం (హైదరాబాద్ నుండి కిలే) 1-30ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 బాలావరణ మూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, వద్యపఠనం (హైదరాబాద్ నుండి కిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 సమ్మిశ్రాంశం 6-30 వ్యావహారిక విషయాలు 7-00 తెలుగులో 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి కిలే) 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 వార్తా చిత్రసమీక్ష పి. పుల్లయ్య 7-40 ఉమావపు పాట 7-45 లలిత సంగీతం 8-00 నాటిక (హైదరాబాద్ నుండి కిలే) 8-30 చిత్రీకరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 అమృత వర్షిణి టి. చౌడయ్య, వయొలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 బాలావరణ మూచన, ప్రసారసమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.S.E. Editor Guru Sastry.

కర్నూలు జిల్లాలోని కరువు ప్రాంతానికు తక్షణ సహాయం

కేంద్రానికి శ్రీ వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 9 (పి. టి. ఐ)

కర్నూలు జిల్లాలోని ఆలూరు పత్తికొండ తాలూకాలలో తీవ్రమైన కరువు పరిస్థితు లేర్పడ్డాయని, ప్రజానీకానికి నిరు కూడాలభించడంలేదనీ, అప్రాంతం ప్రజలకు తక్షణసహాయం సమకూర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడాలని శ్రీ పి. వెంకటసుబ్బయ్య నేడు లోక్‌సభలో కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

శ్రీ వెంకటసుబ్బయ్య తన వినోబాజీ పర్యటనలో పర్యటించివచ్చారు.

కర్నూలు జిల్లాలోని ఈ తాలూకాల ప్రజలు రెండు పూటల మంది ఆహార ధాన్యాలు కొనగల స్థితిలో లేరని. కొనుగోలు శక్తిని పూర్తిగా కోల్పోయారని ఆయన నేడు విలేకరులకు వివరించారు.

త్యాగరాయగాన సభ ప్రారంభోత్సవం

హైదరాబాదు, మే 9

చిక్కడపల్లి వివేకనగర్ లో ఇటీవల ఏర్పాటైన శ్రీ త్యాగరాయగాన సభకు ఈ నెల 3న ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంటర్‌కళాశాలలోని సంగీత విద్యార్థులు సంగీత ప్రియులు కళాకారులు పురప్రముఖులు హాజరైనారు. ప్రారంభోత్సవ సభకు కాసిమండలి ఉపాధ్యక్షుడు శ్రీ మామిడి పూడి జనార్దనం అధ్యక్షత వహించారు. గానసభ కార్యదర్శి ముఖ్య అతిథులకు సభికులకు స్వాగతంచెప్పి సంస్థ లక్ష్యాలు ఆశయాలను వివరించారు. గానసభ అధ్యక్షులు ప్రతివెళా సంగీత కచేరీలు జరుగుతాయని చెప్పారు.

వచ్చే నెల మొదటి వారంలో శ్రీ యం. బలరామశర్మ వేణుగాన కచేరీ జరుగుతుందని వెల్లడించారు. ఉపన్యాసాల అనంతరం సంగీత విద్వాన్ శ్రీ ఉప్పలపాటి అంకయ్యగారి కచేరి జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రక్కవాయిద్యాలు నిర్వహించిన కళాకారుల పేర్లు యివి:- శ్రీయుతులు వి. మల్లికార్జునశర్మ (వాయులీనం) ఎ. వెంకటేశ్వరరావు (మృదంగం) వి. సుబ్బరామశర్మ (కంజీరా) శ్రీ ఉప్పలపాటి అంకయ్య కచేరీలో అపూర్వరాగాలను ఆలాపించి శ్రోతల హృదయాలను చూరగొన్నారు.

కలకత్తాలో 'రవీంద్రస్మరణి'కి ప్రారంభోత్సవం

కలకత్తా, మే 9 (పిటిఐ)

విశ్వకవి రవీంద్రుని 105 జయంత్యుత్సవం నేడు ఇక్కడ వైభవంగా జరిగింది.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్మించిన "రవీంద్ర స్మరణి" థియేటర్ కు డాక్టర్ సునీతి కుమార్ చటర్జీ నేడు ప్రారంభోత్సవం చేసారు.

థియేటర్ ప్రారంభోత్సవానికి బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి.సి సేన్ అధ్యక్షత వహించారు. రవీంద్రనాథ్ టాగూరుకు స్మారక చిహ్నంగా ఇక్కడ నిర్మించిన ఈ థియేటర్ కు కార్పొరేషన్ పరిధి బజారాలాల్ పెహ్రూ 1961లో శంకు స్థాపన చేసారు.

దక్షిణ వియత్నామ్‌కు థాయిలాండ్ సేనలు

అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు హానోయ్ ఆక్షేపణ

హాంకాంగ్ మే 9 (ఎ.ఎఫ్.పి)

దక్షిణ వియత్నామ్‌కు వైమానిక దాడులకు సైన్యాలకు మిలిటరీ సలహాదారులకు థాయిలాండ్ నిర్ణయంపట్ల అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు ఉత్తర వియత్నామ్ ఫిర్యాదుచేసినదని హానోయ్ రేడియో నిన్న ప్రకటించినది.

కంట్రోల్ కమిషన్‌కు వియత్నామ్ పాయుధదళాల అధిష్ఠానవర్గం పంపిన ఆక్షేపణ పత్రంలో, థాయిలాండ్ అధికారుల నిర్ణయం వియత్నామ్ ప్రజానీకానికి వెగటుకలుగునని సైనికంగా అమెరికాతో చేతులుకలపడం ద్వారా ఉత్పన్నమయ్యే పరిణామాలన్నిటికి థాయిలాండ్ పూర్తిబాధ్యత వహించక తప్పదని చెప్పారు.

దక్షిణ వియత్నామ్‌నుండి థాయిలాండ్ సైనికులు, వైమానికదళాలు వెంటనే ఉపసంహరించాలని అమెరికా, సైగాన్ ప్రభుత్వ అధికారులను కోరాలని కంట్రోల్ కమిషన్‌కు ఆ పత్రంలో విజ్ఞప్తిచేశారు.

ఎన్నికలకు వ్యతిరేకంగా యునైటెడ్ ఫ్రంటు ప్రచారం

సైగాన్, మే 9

వచ్చే ఆదివారం జరగనున్న దేశంలో జనరల్ ఎన్నికల నిర్వహణకు దక్షిణవియత్నామ్ సైనికప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని బౌద్ధీయ సంస్థలతో కూడిన యునైటెడ్ ఫ్రంటు నిన్న వ్యతిరేకించినది.

యునైటెడ్ ఫ్రంటుకు చెందిన 120 మంది ప్రతినిధులు నిన్న ఇక్కడ జరిపిన సమావేశంలో, దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోను, నగరాలలోను ప్రజల ప్రాణాలకు భద్రత లేనందువల్ల ప్రస్తుత తరుణంలో ఎన్నికలు జరపడం దేశ ప్రయోజనాలకు హానికరం కాగలదని తీవ్రగ్రీవంగా తీర్మానించారు.

ఇది ఇలా ఉండగా, ప్రధాని ఎన్ గుయన్ కావాలో జనరల్ ఎన్నికల నిర్వహణ విషయంలో కాలయాపన చేస్తున్నారని బౌద్ధవిద్యార్థుల బృందం జరిపిన సమావేశంలో ఆరోపించారు.

ట్రాంబే అణుశక్తి కేంద్రానికి భాభా పేరు పెట్టాలని నిర్ణయం

న్యూఢిల్లీ, మే 9 యుఎఫ్ఐ

డాక్టర్ హోమీ జహాంగీర్ భాభా గౌరవార్థం ట్రాంబేలోని అణుశక్తి సంస్థకు ఆయన పేరుపెట్టాలని నిర్ణయించినట్టు లోక్‌సభలో ప్రధాని తెలిపారు.

కావలెను

ఒక ఎలక్ట్రికల్ మోటార్ పైకి అరువు కావలెను. 5 వోల్టు అనుభవం వుండాలి. మంచి జీతం. దరఖాస్తులను నటరాజ్ ఎలక్ట్రికల్స్, 7032, సోమసుందరం స్ట్రీట్, సికింద్రాబాద్‌కు వ్రాయండి.

పడుపుకు నచ్చే అందమైన చీరలు
ఒపాహాలకోసం ప్రత్యేక స్టాకు వచ్చింది
ఫ్యాషన్స్
పార్క్‌లేన్, సికింద్రాబాద్, ఫోన్ 72258

ప్రకటన
గ్రాండ్లేస్
ఎలక్ట్రికల్స్ (ఇండియా)
2556, సాదర్ బజార్ రోడ్, న్యూఢిల్లీ.
1966 మే 5 నుంచి
ఐ. ఎస్. ఐ. మరియు నాన్ ఐ. ఎస్. ఐ. బ్రాండు
గ్రాండ్లే కేబుల్సు
విక్రయించడానికి
తెలంగాణా ప్రాంతానికి, అనగా హైదరాబాద్ అదిలాబాద్, నల్లగొండ, నిజామాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, మెదక్, కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు
సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా
నటరాజ్ ఎలక్ట్రికల్స్
7032, సోమసుందరం స్ట్రీట్, సికింద్రాబాద్
ఫోన్ : 75728
నియమింపబడినారని సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నాము.

ఆధునిక పద్ధతులలో అలంకరణలు చేసుకోవడానికి
పారిశ్రామికావసరాలకు
"డేలైట్" బ్రాండ్
ఫ్లూరోసెంట్ లైటింగ్ పిక్చర్స్‌ను ఉపయోగించండి
తయారు చేయువారు:
ది ప్రీమియర్ లైటింగ్ ఇండస్ట్రీస్ (ప్ర)లి., బొంబాయి
కొడి స్టాకుకుంచి కావలసినచో మాతో సంప్రదించండి
నటరాజ్ ఎలక్ట్రికల్స్
7032 సోమసుందరం స్ట్రీట్, సికింద్రాబాద్ ఫోన్: 75728
ఆంధ్రప్రదేశ్‌కు అనుమతి పొందిన ఏజెంట్లు
హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు స్టాకిస్టులు
ఫిట్టింగుల డెమాన్‌స్ట్రేషనుకు వచ్చేయండి
కుమార్ ఎలక్ట్రికల్స్
లైసెన్సు పొందిన ఎలక్ట్రికల్ కంట్రాక్టర్లు, సప్లయర్లు
కర్బలా మైదాన్, ఎమ్. జి. రోడ్, సికింద్రాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!!

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ సమర్పణ
నవరాత్రి
బసంత్ హైదరాబాద్
రోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30
రామా—వరంగల్
అలంకార్ సికింద్రాబాద్
పిక్చర్ ప్యాలెస్—సికింద్రాబాద్
—సప్లయర్